ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం
టీ - మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 22
సంచిక : 22
పేజీలు : 3
బుధవారం, ఆగస్టు 20, 2025
GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

# న్యూసెన్స్ చేస్తే కేసులు నమోదు



- చోరీ లు ఛేదించేందుకు ప్రత్యేక బృందాలు.
- రెండు నెలల్లో 114 గంజాయి బ్యాచ్ అరెస్టు
- టౌన్ ఏసీపీ రమణమూర్తి

**టీ మీడియా ఆగస్టు 19,ఖమ్మం ప్రతినిధి:** బహిరంగ మద్యపానం, రాష్ డ్రైవింగ్, రాత్రి సమయాల్లోసమయానికి మించిషాపులుతెరవడం, పని లేకున్నా రోడ్లపై రావడం, పుట్టినరోజు వేడుకలు రోడ్డుపై వాహనాలు అడ్డం పెట్టి పబ్లిక్ న్యూసెన్స్ చేస్తే సిటీ పోలీసు యాక్టు కింద కేసులు నమోదు చేస్తామని టౌన్ ఏసీపీ రమణమూర్తి తెలిపారు.చోరీ కేసులను చేదించేందుకు మూడు పోలీస్ బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు వేగవంతం చేసినట్లు టౌన్ ఏసీపీరమణమూర్తి తెలిపారు.లి చోరీ సంఘటనా స్థలంలో లభించిన ఆధారాల మేరకు త్వరితగతిన కేసు ఛేదించేందుకు అన్ని కోణాల్లో దర్యాప్తు ముమ్మరం చేసినట్లు మిగతా 3లో



# మేం ఏది చెబితే అదే రూల్..?

**-చలాన్ల కోసం చేసింగ్లు**

**భయబ్రాంతులకు గురవుతున్న వాహన ధరలు**

**టీ మీడియా,ఆగస్టు19, సింగరేణి (కారేపల్లి)**

:ఫ్రెండ్లీ పోలీసు వ్యవస్థతో ముందుకు సాగాలని పోలీస్ శాఖ అధికార యంత్రాంగం ఓవైపు ఆదేశాలిస్తున్న కారేపల్లిలో మాత్రం భిన్న రీతిలో సాగుతుంది. ఓ ఎస్ఐ, కొంతమంది పోలీసుల ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం చేపట్టిన ఫోటోలు తీసే వ్యవహారంలో వెలువడిన సిసి ఫుటేజ్ వీరి పనితీరుకు నిదర్శనంగా కనిపిస్తుంది. కారేపల్లి బస్టాండ్ సెంటర్లో చిరు వ్యాపారాలు షాపులో చిన్న బోర్డులు ఏర్పాటు చేసుకొని నిర్వహించే వారి పైన జులుం ప్రదర్శించే స్థాయిలో ముందుకు సాగారు. ఇదేంటని అడిగితే మాకే ఎదురు చెప్తారా ! మా సిపి నుండి కేసు నమోదు చేయాలని ఆర్డర్లు ఉన్నాయంటూ వారిని బెదిరింపులకు పాల్పడ్డారు. మిగతా 3లో



## సీఎం పర్యటన వాయిదా

**టీ మీడియా, ఆగస్టు 19 ,ఖమ్మం**

:తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి ఉపరాష్ట్రపతి నామినేషన్ కార్యక్రమంలో పాల్గొనేందుకు అత్యవసరంగా ఢిల్లీ వెళ్తున్న కారణంగా భద్రాద్రి జిల్లా చంద్రుగొండ మండలంలోని ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం, బహిరంగ సభ కార్యక్రమాలు వాయిదా వేయడం జరిగింది...లితదుపరి ముఖ్యమంత్రి జిల్లా పర్యటన తేదీలు త్వరలో తెలియచేయడం జరుగుతుంది.

# వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ఇండ్ల నిర్మాణాల గ్రౌండింగ్ పూర్తి చేయాలి



**టీ మీడియా ఆగస్టు 19,ఖమ్మం-ప్రతినిధి:** వనమహోత్సవం క్రింద ఈ సంవత్సరం వివిధ శాఖలకు కేటాయించిన లక్ష్యాలను నెలాఖరుకు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి వనమహోత్సవం, సీజనల్ వ్యాధులు, ప్రభుత్వ కార్యాలయాల రూఫ్ లపై సోలార్ ప్యానెళ్లు, పారిశుధ్యం, ఇందిరా గిరి జల వికాసం, జల్ జీవన్ మిషన్, ఇందిరమ్మ ఇండ్ల పురోగతి పై జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులు, ఎంపిడివో లు, మునిసిపల్ కమిషనర్లు, ఎంపీవో లతో సమీక్షించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, జిల్లాకు ఈ సంవత్సరం వనమహోత్సవం క్రింద 35.32 లక్షల మొక్కలు నాటే లక్ష్యంగా ఉండగా, ఇప్పటి వరకు 25.71 లక్షల మొక్కలు నాటామన్నారు. శాఖల వారిగా నిర్దేశించిన లక్ష్యాలు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అవెన్యూ ప్లాంటేషన్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. జిల్లాలో మొక్కల పచ్చదనంతో స్పష్టమైన మార్పు రావాలన్నారు. నగరం, పట్టణాల్లో మీడియన్స్ పచ్చదనం తో తీర్చిదిద్దాలన్నారు. గ్రామాల ప్రారంభం వద్ద గ్రామం పేరు, వనమహోత్సవం-2025 బోర్డులు ప్రదర్శించి, గ్రామాల్లో ప్రవేశం వద్ద పచ్చదనంతో ఆహ్లాదకరంగా ఉండేలా చేయాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లాలో ఈ సంవత్సరం 75 డెంగ్యూ కేసులు నమోదు కాగా, 52 కేసులు కోలుకున్నాయని, 23 కేసులు యాక్టివ్ గా ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. పాజిటివ్ కేసులు వచ్చిన ఇళ్ళు, పరిసర 60 ఇండ్లలో ఫీవర్ సర్వే, యాంటీ లార్వా చర్యలు చేపట్టాలన్నారు. లక్షణాలున్న వారికి వెంటనే పరీక్షలు చేయాలన్నారు. ఎంపీవో లు క్షేత్ర పర్యటనలు చేసి, పారిశుధ్య చర్యలను పర్యవేక్షణ చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలన్నారు. జిల్లాలో 16 వేల 474 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయగా, ఇప్పటి వరకు 12 వేల 574 ఇండ్ల మార్కింగ్ పూర్తిచేసి, వివిధ దశల్లో ఉన్నాయన్నారు. తెలిపారు. మిగులు ఇండ్లే మార్కింగ్ పూర్తి చేయాలన్నారు. పురోగతి లో వెనుకబడ్డ మండలాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రభుత్వం అన్ని ప్రభుత్వ కార్యాలయ భవనాలపై సోలార్ ప్యానెల్ ల ఏర్పాటు దిశగా చర్యలు చేపట్టిందని కలెక్టర్ అన్నారు. సోలార్ ప్యానెల్ ల ఏర్పాటుకు ఇప్పటి వరకు ఇంకనూ ప్రభుత్వ కార్యాలయాల వివరాలు సమర్పించని శాఖల అధికారులు, నిర్దేశిత నమూనా లో వివరాలు రెండు రోజుల్లోగా సమర్పించాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో జీరో పవర్ బిల్లుకు ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందని అన్నారు.

వర్షాకాలం దృష్ట్యా పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. లో లైన్ ప్రాంతాలు, పునరావాస కేంద్రాల వద్ద పారిశుధ్య చర్యలు చేపట్టాలన్నారు. వర్షాలకు నీరు నిలిచిన ప్రాంతాల్లో యాంటీ లార్వా పిచికారీ, ఆయిల్ బాల్స్, గంబుషియా చేపలు వదలడం చేయాలన్నారు. త్రాగునీటి వనరుల్లో ట్యా%శీ%కుల శుభ్రం, క్లోరినేషన్ చేపట్టాలన్నారు.

ప్రభుత్వం ఇందిరా గిరి జల వికాస పథకాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. ఈ పథకం క్రింద పోడు పట్టా ఉన్న ప్రతి రైతు పొలంలో సోలార్ పంప్ సెట్ల ద్వారా మోటార్ ఏర్పాటు కు చర్యలు చేపట్టనుందని కలెక్టర్ అన్నారు. జిల్లాలో 11 వేల 786 మంది లబ్ధిదారులకు చెందిన 27 వేల 447 ఎకరాల్లో ఈ పథక లబ్ది చేకూరుతుందన్నారు. గ్రౌండ్ వాటర్ శాఖ సమన్వయం తో ఎక్కడ నీటి లభ్యతకు ఉందో గుర్తించి, రాబోయే 3 సంవత్సరాల్లో లబ్దిదారులందరికి పథక లబ్ది చేకూరేలా చర్యలు చేపట్టాలన్నారు.

జిల్లాలో అన్ని గిరిజన సంక్షేమ వసతి మిగతా 2లో

# గ్రానైట్ పరిరక్షణకు ఐక్య ఉద్యమాలు

- రాయల్టీ, పర్మిట్, సీవరేస్ చార్జీలను ఉపసంహరించుకోవాలి..
- 40% సబ్సిడీని పునరుద్ధరించాలి..
- సీపీఐ(ఎం) రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు



**టీ మీడియా ఆగస్టు 19,ఖమ్మం ప్రతినిధి:**గ్రానైట్ పరిరక్షణకు ఐక్య ఉద్యమాలు చేపట్టాలని సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కమిటీ రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు పార్టీ జిల్లా కార్యదర్శి సున్నా నాగేశ్వరరావు, సీఐటీయూ జాతీయ కోశాధికారి ఎం. సాయిబాబు, టీజీఎస్ఎఫ్ నైట్ అసోసియేషన్) ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు యుగంధర్, కమర్తపు గోపాలరావు. మాజీ అధ్యక్షులు, బీఆర్ఎస్ జిల్లా నాయకులు ఉప్పల వెంకటరమణ, సారా నాగేశ్వరరావు, సీపీలు జిల్లా నాయకులు నర్సింహారావు, సీపీ(ఎంఎల్) మాస్లైన్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పిలుపునిచ్చారు.హెక్టార్లలోపు క్వారీలకు షరతులు లేకుండా ఎన్విరాన్మెంట్ క్లియరెన్స్ ఇవ్వాలని సమావేశం డిమాండ్ చేసింది. గ్రానైట్ అసోసియేషన్ వల జిల్లా మాటీ అధ్యక్షులు తమ్మినేని కోటేశ్వరరావు అధ్యక్షతన స్థానిక హరిత గార్డెన్లో మంగళవారం రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది

**జీవనోపాది సమస్య:ఎం. సాయిబాబు**

గ్రానైట్ సంక్షోభాన్ని లక్షలాది మంది కార్మికుల జీవనోపాధి సమస్యగా చూడాలనిసీఐటీయూ జాతీయ కోశాధికారి ఎం. సాయిబాబ అన్నారు. గ్రానైట్ సంక్షోభానికి ముఖ్య కారణం ఏంటి? అంతర్జాతీయ మార్కెట్లో వాటా భారతదేశ పారిశ్రామిక ఉత్పత్తులడన్నారు. దీనిలోనూ ప్రధానంగా గ్రానైట్ తెలంగాణ, ఆంధ్ర, ఛత్తీస్ గఢ్, రాజస్థాన్ రాష్ట్రాల్లోనే లభిస్తుందన్నారు. కార్మికులు కోసం ఉద్దేశించిన రూ.1.9 లక్షల కోట్ల ప్రొడక్షన్ లిక్విడ్ ఇన్సెంటిన్ను ఉత్పత్తి పెంపుడు ఉపయోగిస్తున్నారని తెలిపారు. మధ్య చిన్నతరహా పరిశ్రమలను ప్రోత్సహించికపోతే దేశం ప్రమాదంలో పడుతుందన్నారు. గ్రానైట్ సంక్షోభాన్ని దీర్ఘకాలిక దృష్టితో చూడాలన్నారు.

**గ్రానైట్ పరిరక్షణకు దశలవారీ ఉద్యమాలు: నున్నా నాగేశ్వరరావు**

గ్రానైట్ రంగ పరిరక్షణకు దశలవారీ ఉద్యమాలు చేపట్టాలని సీపీ ఎంజిల్లా కార్యదర్శి మన్నా నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. తెలంగాణలోని ఖమ్మం, వరంగళ్, కరీంనగర్ జిల్లాల్లో విస్తరించివున్న గ్రానైట్ పరిశ్రమపై ఆధారపడి లక్షలాది మంది కార్మికులు జీవిస్తున్నారన్నారు. జిల్లాలో ప్రత్యక్షంగా 35వేల మంది పరోక్షంగా లక్ష మంది జీవనోపాధి పొందుతున్నారని తెలిపారు. ఈ పరిశ్రమ రకరణాల కారణాలతో తీవ్ర సంక్షోభంలో పడిందన్నారు. జిల్లాలో సుమారు 450 ఫ్యాక్టరీలుంటే ఇప్పటికే వందకు పైగా మూళవడ్డాయన్నారు. అనేక క్వారీలు కూడా నష్టాల్లో కూరుకు పోయామని తెలిపారు. జిల్లాలో ప్రధానంగా ముగ్గురు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మల్లు భట్టి విక్రమార్క ప్రాతినిధ్యం వహిస్తున్న మిగతా 3లో



## ఆలయ పాలకవర్గ ప్రమాణ స్వీకారం

**టీ మీడియా ఆగస్టు 19,ఎర్రుపాలెం :**
ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండల కేంద్రంలోని శ్రీ బాల త్రిపుర సుందరీ సహిత చంద్రమౌళీశ్వర స్వామి వారి ఆలయ పాలకవర్గం మంగళవారం ప్రమాణ స్వీకారం చేసింది. ఆలయ ఈఓ రామకోటేశ్వరావు ఆధ్వర్యంలో చైర్మన్‌గా మగినం జయశ్రీ, సభ్యులుగా కాజా జగన్నాధ కృష్ణ, దూదిగం ఫకీరయ్య, భవనం వెంకటప్పారెడ్డి, దేవరకొండ లక్ష్మణ్‌రావు ప్రమాణం చేశారు. ఎక్స్ అఫీషియో సభ్యులుగా అర్చకులు ఎన్.గోపాలకృష్ణ శర్మ నియమితులయ్యారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు, నాయకులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, చావా రామకృష్ణ, శీలం శ్రీనివాసరెడ్డి, కడియం శ్రీనివాసరావు, షేక్ ఇస్మాయిల్, మల్లెల లక్ష్మణరావు, కంచర్ల వెంకట నరసయ్య, గుడేటి బాబురావు, దేవరకొండ శ్రీను, షేక్ జానీ భాష, మొగిలి అప్పారావు, పంబి సాంబశివరావు, బుర్ర నారాయణ, చీదెళ్ల శ్రీనివాసరావు, కొప్పు పరమేశ్వరరావు, అనుమోలు కృష్ణారావు, యరమల పూర్ణచంద్రారెడ్డి, తల్లపురెడ్డి నాగిరెడ్డి, దేవరకొండ రాజీవ్ గాంధీ, శ్రీపాలశెట్టి తిరుపతిరావు, శీలం వెంకటరామిరెడ్డి, సూరంశెట్టి రాజేశ్, సగ్గుర్తి కిశోర్, మగినం నాగేశ్వరరావు, దేవరకొండ రవి, ఏడుకొండలు, పాల్గొన్నారు.



## పోలీస్ స్టేషన్‌బైట వ్యక్తి ఆత్మహత్యాయత్నం

**టీ మీడియా ఆగస్టు 19, సింగరేణి( కారేపల్లి ) :**
అప్పుకు డబ్బులు తీసుకున్న వ్యక్తి తిరిగి చెల్లించకపోవడం పెద్ద మనుషుల్లో పెట్టినా సరైన న్యాయం జరగలేదని మనస్థాపంతో వ్యక్తి పోలీస్ స్టేషన్‌కు వచ్చి బైట పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. ఈ ఘటన మంగళవారం కారేపల్లి పోలీస్ స్టేషన్ ముందు చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. కారేపల్లి క్రాస్‌రోడ్‌కు చెందిన పాలెపు భద్రం అదే గ్రామానికి చెందిన ఉపేందర్‌కు రూ.5 లక్షలు అప్పు ఇచ్చాడు. తిరిగి చెల్లించమని కోరుతున్నా ఉపేందర్ పెడచెవిన పెడుతున్నాడు. ఈ విషయమై పెద్దమనుషుల ముందు పంచాయతీ పెట్టినా సరైన న్యాయం జరగలేదని భద్రం మనస్థాపం చెందాడు.మంగళవారం కారేపల్లి క్రాస్ రోడ్‌లో ఇద్దరి మధ్య వాగ్వివాదం జరిగింది. దీంతో భద్రం బైక్‌పై కారేపల్లి పోలీస్ స్టేషన్‌కు వద్దకు వచ్చి అక్కడే గడ్డి మందు తాగాడు. విషయాన్ని చూచిన పోలీసులు అతడిని కారేపల్లి పీహెచ్‌సీకి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం 108 ద్వారా ఖమ్మం ఆస్పత్రికి తరలించారు. ఈ విషయమై ఎస్ఐ బి.గోపి మాట్లాడుతూ భద్రం స్టేషన్‌లో ఎలాంటి ఫిర్యాదు ఇవ్వలేదన్నారు. అతను ఇదే మొదటిసారి స్టేషన్ రావడం అని తెలిపారు. ఈ విషయమై విచారిస్తున్నట్లు పేర్కొన్నారు.

## మున్నేరులో పడి యువకుడు గల్లంతు



**టీ మీడియా ఆగస్టు 19 మధిర:** మున్నేరులో చేపల వేటకు వెళ్లిన ఓ యువకుడు అందులో పడి గల్లంతైన సంఘటన మంగళవారం మధిర శివాలయం సమీపంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మధిర మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లికి చెందిన పెసరవెల్లి వినోద్ (34) మధిర శివాలయం సమీపంలో గల చెక్ డ్యామ్ వద్దకు చేపల వేటకు వెళ్లాడు. ఉధృతంగా ప్రవహిస్తున్న మున్నేరు చెక్ డ్యామ్ వద్ద ప్రమాదవశాత్తు పడిపోయాడు. విషయాన్ని స్థానిక టౌన్ పోలీసులకు, ఫైర్ స్టేషన్ అధికారులకు తెలిపారు. అక్కడకు చేరుకున్న పోలీస్, ఫైర్ సిబ్బంది గల్లంతయిన యువకుడు కోసం గాలింపు చర్యలు చేపట్టారు. అయినప్పటికీ ఆచూకీ లభ్యం కాలేదు. దీంతో ప్రత్యేక బృందాన్ని తీసుకువచ్చి గాలింపు చర్యలు చేపడతామని తాసీల్దార్ రాంబాబు తెలిపారు.

### న్యూసెన్స్ చేస్తే కేసులు నమోదు

త్వరలోనే నిందితులను పట్టుకుంటామని పేర్కొన్నారు.నగరంలోని పలు ప్రాంతాలలో రికార్డు అయిన సిసి కెమెరాల ఫుటేజ్ ఆధారంగా అనుమానిత వ్యక్తుల వివరాలు సేకరిస్తున్నట్లు తెలిపారు. గంజాయి సరఫరా, వినియోగన్ని సమూలంగా నియంత్రించేందుకు నగరంతో పాటు శివారులో ప్రాంతాలలో డివిజన్ పోలీసుతో పాటు టాస్క్ ఫోర్స్, సిసిఎస్ పోలీసులు ప్రత్యేక తనిఖీలు కొనసాగుతున్నాయని, ఈ ప్రయత్నాలలో భాగంగా ఈ ఏడాది జులై, ఆగస్టు నెలలోనే ఖమ్మం డివిజన్ లో 38 కేసులు నమోదు చేసి 167 మంది గంజాయి బ్యాచ్ లను గుర్తించి, 114 మందిని అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు.వారి నుండి 11 లక్షల విలువ చేసే గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని పేర్కొన్నారు.

# పశువుల కొనుగోలులో నిబంధనలు పాటించాలి

**-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ**

**-లబ్ధిదారుల ఆమోదంతో ఫైనల్ చేయాలి**

**- అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ**



**టి మీడియా, ఆగస్టు 19,ఖమ్మం**
:పాడి పశువుల కొనుగోలులో నిబంధనలు పాటించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు.కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఇందిరా మహిళా డైయిరీ గ్రౌండింగ్ పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూఇందిరా మహిళా డైయిరీ గ్రౌండింగ్ లో భాగంగా ఒక్కో లబ్ధిదారుకు 2 పాడి పశువుల చొప్పున పంపిణీ చేయాల్సి ఉంటుందని, పాడి పశువుల కొనుగోలు కోసం కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని, పాడి పశువుల కొనుగోలు, రవాణా, భీమా సౌకర్యం కల్పన, తదితర అంశాలలో పాటించాల్సిన విధానాలపై చర్చించి, పలు సూచనలు చేశారు. పాడి పశువుల పంపిణీతో పాటు అవసరం, అవకాశం ఉన్న చోట ఉపాధి హామీ పథకం నిధులు వినియోగించుకుంటూ పశువుల షెడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. మన జిల్లాలో ఉన్న వాతావరణంకు అలవాటు పడే పశువులను కొనుగోలు చేయాలని, పాడి పశువులు కొనుగోలులో నిర్దేశిత నిబంధనలను అధికారులు తూ.చా. తప్పకుండా పాటించాలని, రవాణా కోసం పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. బ్యాంకుల వారీగా లబ్ధిదారుల కేటాయింపు, జాయింట్ ఖాతా ప్రారంభం నిర్దేశిత లక్ష్యం ప్రకారం పూర్తి కావాలని అన్నారు. పశువుల కొనుగోలు పూర్తయిన తర్వాత బ్యాంకు ఖాతా ద్వారా చెల్లింపులు చేయాలని అన్నారు. ప్రతి మండలంలో లబ్ధిదారులకు ఎక్కడి నుంచి పాడి పశువులు కొనుగోలు చేయాలి అనే అంశం ఫైనల్ చేయాలని అన్నారు. రాబోయే శుక్రవారం నుంచి పాడి పశువుల కొనుగోలు ప్రక్రియ ప్రారంభం కావాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పాడి పశువులు ఫైనల్ చేయడానికి లబ్ధిదారులను కూడా తీసుకొని వెళ్ళాలని, వారి ఆమోదంతోనే తుది పశువుల ఎంపిక ఉంటుందని అన్నారు. ప్రతి పాడి పశువుకు భీమా సౌకర్యం కల్పించాలని అన్నారు.పాడి పశువుల కొనుగోలు 2 నుంచి 3 రోజులు పట్టే అవకాశం ఉన్నందున, అక్కడ వసతి సౌకర్యాలను ముందస్తుగానే ప్లాన్ చేసుకోవాలని అన్నారు. కొనుగోలు చేసిన ప్రతి పాడి పశువుకు జియో ట్యాగ్ వేయాలని, ఎటువంటి అక్రమాలకు ఆస్కారం ఇవ్వకుండా జాగ్రత్తలు పాటించాలని, కొనుగోలు చేసే ప్రతి పాడి పశువు ఆరోగ్య స్థితిగతులను వెటర్నరీ డాక్టర్ పరిశీలించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, ఎస్సీ, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, ఎంపీడీవోలు, బ్యాంకు అధికారులు, వివిధ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## లక్ష్యాల సాధనలో వర్క్‌షాప్ కార్మికుల కృషి కీలకం

**టీ మీడియా ఆగస్టు 19,కొత్తగూడెం:**
సింగరేణి సంస్థ ఉత్పత్తి, ఉత్పాదకత లక్ష్యాలను చేరుకోవడానికి వర్క్‌షాప్ కార్మికుల కృషి ఎంతో కీలకం అని ఏరియా ఇంజినీర్ సత్యనారాయణ రాజు అన్నారు. మంగళవారం సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని వీకే వర్క్‌షాప్‌లో మల్టీ డిపార్ట్‌మెంటల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎస్ఓ టు జీఎం కోటిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బొగ్గు వినియోగం పెరిగినందు వల్ల నాణ్యతతో కూడిన బొగ్గు ఉత్పత్తిని చేసి వినియోగదారులకు అందివ్వాలన్నారు.

**లాభాల వాటాలో సమానంగా ఇవ్వండి**
సమావేశంలో పాల్గొన్న ఏఐటీయూసీ పిట్ కార్యదర్శి మధు కృష్ణ మాట్లాడుతూ.. సింగరేణి ఉత్పత్తి లక్ష్యాలను సాధించడంలో అంకితభావంతో పనిచేస్తున్న వర్క్‌షాప్ కార్మికులకు ఓసీలలో పనిచేసే వారికి మాదిరే లాభాల వాటా ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా కార్మికుల సమస్యలను లేవనెత్తారు.
**తాగునీటి సమస్య : వర్క్‌షాప్ కార్మికులకు పరిశుభ్రమైన తాగునీరు అందడం లేదని, ఆర్.ఓ. ప్లాంట్ నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలన్నారు.ప్రమాదకర ప్రయాణం :** ఉత్పత్తి లక్ష్యాల కోసం సత్తుపల్లికి వెళ్లే కార్మికులను లారీ లోడ్ వెనుక ప్రమాదకరంగా తరలిస్తున్నారని, ప్రమాదాలు జరగకుండా వారికి పూల్ వాహనాలను ఏర్పాటు చేయాలన్నారు.కార్మికుల భద్రత : అనారోగ్యంతో, గుండె జబ్బులతో విధిలేని పరిస్థితుల్లో వర్క్ షాప్ లో ఉద్యోగాలు చేస్తూ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న కార్మికులు అధిక బరువులు ఎత్తడం వల్ల ప్రమాదాలకు గురవుతున్నారని, వారి భద్రత కోసం వర్క్‌షాప్‌లో ఫోర్క్ లిఫ్టర్ వాహనాలను వెంటనే సమకూర్చాలని కోరారు.
**పోస్టుల భర్తీ :** ఖాళీగా ఉన్న క్లర్క్, టర్నర్, ఫిట్టర్, ఎలక్ట్రీషియన్, టెండాల్, సూపర్వైజర్, జనరల్ అసిస్టెంట్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు.మౌలిక సదుపాయాలు : వర్క్‌షాప్‌లో నూతన క్యాంటీన్/క్యాంటీన్ హాల్‌ను నిర్మించాలని, బురదమయంగా మారిన రోడ్లను సరిచేసి, డ్రైనేజ్ కాల్వలను నిర్మించాలని, గార్డెన్ సిబ్బందిని నియమించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జీఎం పర్సనల్ మోహనరావు, వర్క్‌షాప్ అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.

## కనీస మద్దతు ధర పెంపు : అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

**టి మీడియా, ఆగస్టు 19,ఖమ్మం:**భారత ప్రభుత్వం ఖరీఫ్ 2025-26 సీజన్ కు పంట ఉత్పత్తులపై కనీస మద్దతు ధర పెంచడం జరిగిందని, నిర్దేశించిన మద్దతు ధరకు రైతులు తమ పంటను విక్రయించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.క్వింటాకు వరి కామన్ గ్రేడ్ రూ. 2369, గ్రేడ్ ఏ రూ. 2389, జొన్నలు హైబ్రిడ్ రూ. 3699, మాల్దండి రూ. 3749, సజ్జలు రూ. 2775, రాగులు రూ. 4886, మొక్కజొన్న రూ. 2400, కందులు రూ. 8000, పెసర్లు రూ. 8768, మినుములు రూ. 7800, పల్లికాయ రూ. 7263, పొద్దు తిరుగుడు గింజలు రూ. 7721, సోయాబీన్ ఎల్లో రూ. 5328, నువ్వులు రూ. 9846, నైజర్ సీడ్ రూ. 9537, పత్తి పొడగాటి మధ్య రకం (29.5-30.5) రూ. 8110, మధ్య రకం (24.5-25.5) రూ. 7710 రూపాయలు మద్దతు ధరగా నిర్ణయించడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు.

## క్షయ వ్యాధిపై అవగాహన



**టీ మీడియా ఆగస్టు 19 కామేపల్లి:**మండలంలోని రైతు వేదికలో మంగళవారం నాడు టీ బి అలెర్ట్ ఇండియా వారి ఆధ్వర్యంలో పీడియాట్రిక్ టీ బి పై అవగాహన కల్పించడం జరిగినది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన హేపీజ స్టేట్ టెక్నికల్ ఆఫీసర్, ఉషారాణి స్టేట్ మెంటర్ ఆఫీసర్ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన, కామేపల్లి మెడికల్ ఆఫీసర్ శిరీష నిర్వహించటం జరిగింది ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ పుట్టిన దగ్గర నుండి 14 సంవత్సరాల లోపల బాల బాలికలకు వచ్చే టీ బి వ్యాధిపై ఏవిధంగా వస్తుంది లక్షణాలు ఏమిటి మరియు వచ్చిన తర్వాత ట్రీట్మెంట్ వివరాలు గురించి పూర్తిగా వివరించడం జరిగినది టీబీ రహిత సమాజం సమాజం కొరకు అందరికీ అవగాహన కల్పించడం జరిగినది.ఈ కార్యక్రమంలో ప్రభాకర్ ఖమ్మం జిల్లా టిబి కోఆర్డినేటర్, కే వెంకటేశ్వర్లు హెచ్ ఈ ఓ సూపర్వైజర్స్ శ్రీనివాస్, రాధాకృష్ణ, నరేందర్ , ఐసిడిఎస్ డిపార్ట్మెంట్ నుండి సూపర్వైజర్స్, పిడిఎంఓస్ మరియు , స్టాఫ్ నర్స్ పుష్పలత , ఎల్టి ఉమామహేశ్వరరావు గారు మరియు హెల్త్ అసిస్టెంట్లు మెయిల్ మరియు ఫిమేల్ పాల్గొన్నారు.

## మూత్ర విసర్జన చేస్తూ మృత్యు ఒడిలోకి



**టీ మీడియా ఆగస్టు 19 సూర్యాపేట :** వర్షాకాలంలో ఎక్కడంటే అక్కడ మూత్ర విసర్జన చేస్తున్నారా..? అయితే బీ కేర్‌ఫుల్. అజాగ్రత్తగా ఉన్నారంటే ప్రాణాలకే ప్రమాదం. ఎందుకంటే.. విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద మూత్ర విసర్జన చేయడం ప్రమాదకరం. విద్యుత్ సరఫరా జరిగే ఏరియాల్లో మూత్ర విసర్జన చేయడమంటే ప్రాణాల మీదికి కొని తెచ్చుకున్నట్టే. ఇలా చేయడం వల్ల విద్యుత్ షాక్ తగిలే ప్రమాదం ఉంది. దీనికి ఉదాహరణే సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఇవాళ చోటు చేసుకున్న ఘటన.వివరాల్లోకి వెళ్తే.. సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఉన్న వాణిజ్య భవన్ పక్కనే ఓ ట్రాన్స్‌ఫార్మర్ ఉంది. అయితే ఆ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఓ వ్యక్తి మూత్ర విసర్జన చేస్తుండగా.. విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. అప్రమత్తమైన స్థానికులు అక్కడికి చేరుకోగా, అప్పటికే అతను ప్రాణాలు విడిచాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని, మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. మృతుడిని పట్టణానికి చెందిన దంతాల చక్రాధర్ (50) గా గుర్తించారు.

## వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

గృహాల్లో టాయిలెట్స్, త్రాగునీటి వసతికి యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలన్నారు. నెల రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తి కావాలన్నారు. జల్ జీవన్ మిషన్ క్రింద జిల్లాలో గ్యాప్స్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామ పంచాయతీ, మండల, జిల్లా స్థాయిలో లాగిన్ యాక్టివేట్ చేయాలి. జిల్లాలో ఎన్ని పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో విద్యుత్, త్రాగునీటి వసతి లేదో నివేదిక వెంటనే సమర్పించాలన్నారు. జిల్లాలో ఎన్ని హౌజ్ హెూల్డ్స్ ఉన్నాయి, ఎన్ని వాటర్ కనెక్షన్లు ఉన్నవి నివేదిక ఇవ్వాలని, నీటి వసతి లేనిచోట ఇజిఎస్ ద్వారా నీటి వనరుల ఏర్పాటు కు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, జెడ్పి సిఇఓ దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. కళావతి బాయి, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, ట్రాన్స్కో ఎస్ఇ శ్రీనివాసాచారి, పీఆర్ ఎస్ఇ శేఖర్ రెడ్డి, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు విజయలక్ష్మి, పబ్లిక్ హెల్త్ ఎస్ఇ రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, భద్రాచలం ఐటిడిఎ ఏపీవో డేవిడ్, ఎంపిడివో లు, మునిసిపల్ కమీషనర్లు, ఎంపీవో లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## పేదలకు దుస్తులు పంపిణి చేసిన ఫోటోగ్రఫర్స్

**కారేపల్లి లో ఘనంగా ఫోటోగ్రాఫర్స్ డే**

**టీ మీడియా,ఆగస్టు19, సింగరేణి (కారేపల్లి) :**
ప్రపంచ ఫోటోగ్రాఫీ దినోత్సవంను కారేపల్లిలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కారేపల్లి మండల పోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పేదలకు దుస్తులను పంపిణి చేశారు. కారేపల్లి పీహెచ్‌సీలో రోగులకు పండ్లు పంపిణి చేశారు. తోటి ఫోటోగ్రాఫర్ చింత రాధాకృష్ణ అనారోగ్యంతో బాధపడుతుండగా అయన వైద్యఖర్చులకు ఆర్థిక సాయం చేసారు. ఫోటోగ్రాఫిక్ ప్రక్రియకు అభివృద్ధికి పాటుపడిన లూయిస్ డాగ్యురే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు.అనంతరం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా అసోసియేషన్ మండల అధ్యక్షులు ఇల్లంగి పిచ్చయ్య మాట్లాడుతూ పోటోగ్రాఫర్స్ కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చినా తామున్నామని భరోసా కల్పించటం జరుగుతుందన్నారు. రాష్ట్ర అసోసియేషన్ అండతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో కార్యదర్శి వై.సైదిరెడ్డి, బీ.ప్రసాద్, లక్ష్మన్, సిలివేరు ఆదినారాయణ, పాపారావు,ప్రశాంత్, ప్రేమ్ ,బాబా, భగవాన్ తదితరులు పాల్గొన్నారు.



## విజయ ఇంజనీరింగ్ కాలేజ్ లో జాబ్ రెడి నెస్ వర్క్ షాప్

**టీ మీడియా, ఆగస్టు 19 ,కొణిజర్ల:**
స్థానిక విజయ ఇంజనీరింగ్ కాలేజ్ లో మంగళవారం విద్యార్థుల ఉద్యోగ అర్హతను మెరుగుపరచేందుకు టాస్క్ మరియు 1ఎం1బి ఫౌండేషన్ సంయుక్తంగా జాబ్ రెడీ నెస్ వర్క్ షాప్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ వర్క్ షాప్ లో విద్యార్థుల్లో ఉద్యోగ అర్హత నైపుణ్యాలను పెంపొందించడం, అలాగే నైపుణ్య అభివృద్ధికి అనుగుణంగా వాస్తవిక ఉద్యోగ పరిస్థితులకు గాను అనుభవాన్ని కల్పించడం.కమ్యూనికేషన్ స్కిల్స్, ఇంటర్వ్యూ ఇంటర్వ్యూ సిద్ధత, రీజ్యూమే తయారీ, బృందంలో పని చేసే నైపుణ్యం వంటి కీలక అంశాలను కవర్ చేశారు అని కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్ మెంట్ డైరెక్టర్ డాక్టర్ ఆయేషా తరుణం తెలిపారు.ఈ వర్క్ షాప్ లో ట్రైనింగ్ ఇచ్చినవారు తమన్నా శ్వేత, విఠల్ నౌబోటే ,కార్తికేయ వుయ్యూరు, కళాశాల వైస్ చైర్ పర్సన్ పారుపల్లి విజయలక్ష్మి , ప్రిన్సిపల్ డాక్టర్ వి. చిన్నయ్య , డీన్. డాక్టర్ శ్రీనివాస్ , ఏవో. డాక్టర్ ఫరీద్ బాబా అధిపతులు పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న ఎంపీవోకు సన్మానం

**టీ మీడియా,ఆగస్టు19, సింగరేణి (కారేపల్లి) :** ఉత్తమ ఎంపీవోగా అవార్డు అందుకున్న కారేపల్లి ఎంపీవో ఇంచార్జీ ఎంపీడివో మల్లెల రవీంద్ర ప్రసాద్‌ను కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం సన్మానించారు. కారేపల్లి మండలంలో సమస్యలపై తక్షణమే స్పందించటం,జీపీ కార్యదర్శులతో సమన్వయంతో పనులు చేయిస్తూ ఆదర్శంగా నిలుస్తున్న కారేపల్లి ఎంపీవో, ఇంచార్జీ ఎంపీడీవో మల్లెల రవీంద్రప్రసాద్ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలో ఉత్తమ అవార్డును కలెక్టర్ చేతుల మీదిగా అందున్నారు. ఎంపీవో సేవలను గుర్తు చేసుకుంటూ కళాశాల ప్రిన్సిపాల్ విజయకుమారి ఆధ్వర్యంలో శాలువ కప్పి సన్మానించారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ విజయకుమారి, అధ్యాపకులు శేషప్రసాద్, సుధారాణి, ఎస్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# భూ భారతి చట్టం ప్రకారంపాస్ పుస్తకాలు

**సమస్యలు పరిష్కారం హామీ నెరవేర్చాలి**

**-రైతు సంఘం జిల్లా కార్యదర్శి**

**బొంతు రాంబాబు**

**టీ మీడియా ఆగస్టు 19 కామేపల్లి:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ధరణి స్థానంలో తీసుకొచ్చిన భూభారతి చట్టం అమల్లో భాగంగా ఆగస్టు 15 నాటికి భూ సమస్యలు పరిష్కారం చేసి భూమి కలిగిన ప్రతి రైతుకు పట్టాదారు పాస్ పుస్తకాలు ఇస్తామని హామీ వెంటనే నెరవేర్చాలని తెలంగాణ రైతు సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు ఉపాధ్యక్షులు దుర్గ కృష్ణ డిమాండ్ చేశారు. కామేపల్లి మండల కేంద్రం గుండా బిక్షం రెడ్డి భవన్లో రాయల సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన కామేపల్లి కారేపల్లి మండలాల రైతు సంఘం సమీక్ష సమావేశంలో రాంబాబు కృష్ణ మాట్లాడుతూ వందలాది మంది రైతులు పట్టాదార్ పాస్ పుస్తకాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసిన అసైన్డ్ భూములు కు కూడా ధరణి పోర్టల్ ద్వారా పాస్ పుస్తకాలు రాక రైతులు ఎలాంటి ప్రయోజనం పొందలేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే భూభారతి చట్టం హామీ ప్రకారం సాగుదారులందరకు పట్టాదారు పాస్ పుస్తకాలు అందించాలని డిమాండ్ చేశారు ఖరీఫ్ సీజన్లో పంటలకు అవసరమైన యూరియా సరఫరాలో కేంద్ర ప్రభుత్వం చూపిస్తున్న రాజకీయ వివక్షత కారణంగా తెలంగాణ రాష్ట్రంలో రైతులు సొసైటీ కార్యాలయాలు యూరియా పంపిణీ కేంద్రాల వద్ద గంటల కొలది క్యూ లైన్ లో నిలబడి పడుకోవస్తున్నారని అన్నారు ఖమ్మం జిల్లాలో గత రెండు రోజుల నుంచి రైతుకు ఒక్క యూరియా కట్ట మాత్రమే పంపిణీ చేయడం మూలంగా రైతుల నిరాశ చెందుతున్నారని పంటలకు అవసరమైన యూరియా అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు గారు నిర్దిష్ట చర్యలు చేపట్టాలని కోరారు అకాల వర్షాలు వరదలు మూలంగా దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం పరిహారం అందించాలని కోరారు సీతారామ ప్రాజెక్ట్ భూ నిర్వాసితులకు గత ఏడు సంవత్సరాల నుంచి




తీరని న్యాయం జరుగుతుందని భూ నిర్వాసితుల భూములు రికార్డులను ప్రభుత్వం తక్షణమే సవరించి రైతుల పేర్లు నమోదు చేయాలని డిమాండ్ చేశారు, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన రుణమాఫీలో లబ్ధిదారుల జాబితాలో పేర్లు ఉండి నేటికి రుణమాఫీ అందన రైతులకు రుణమాఫీ డబ్బులు అందించాలని కోరారు. గిట్టుబాటు ధరలు భూ నిర్వాసితుల సమస్యలు సాగునీటి సమస్యపై గ్రామస్థాయిలో ఉద్యమ నిర్మాణం కోసం పది రోజులు పాటు గ్రామ గ్రామాన రైతుల సభలు సదస్సులు నిర్వహించి ఉద్యమ బాట నిర్వహిస్తామని రైతులందరూ భాగస్వామ్యం వహించాలని కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు వజ్జా,రామారావు కామేపల్లి మండల కార్యదర్శి సకినాల శ్రీనివాస్ రైతు సంఘం జిల్లా నాయకులు అంబటి శ్రీనివాస్ రెడ్డి కారేపల్లి మండల అధ్యక్షులు ముళ్ళ ఏకాంబరం,నాగేశ్వరరావు, సైదులు, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ అండ్ బి అధికారులు నోటీసులు జారీ

**టి మీడియా, ఆగస్టు 19,పినపాక ప్రతినిధి:**
ఆర్ అండ్ బి శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అశ్వాపురం మండలం పరిధిలోని మొండికుంట గ్రామంలో స్థానిక ఆర్ అండ్ బి శాఖ అధికారులు మంగళవారం నోటీసులు జారీ చేశారు . డ్రైనేజీ కన్నా ముందుగా దుకాణాలు, కాంప్లెక్సులు లేదా ఇతర నిర్మాణాలు చేసుకున్న వారికి అధికారులు ఈ నోటీసులు అందజేశారు. నోటీసు అందుకున్న నాటి నుండి సంబంధిత బాధ్యులైన డ్రైనేజీ ఆక్రమించిన వారు వారం రోజుల్లోగా ఖాళీ చేయాలని, లేనిపక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్ అండ్ బి శాఖ అధికారులు నోటీసులో స్పష్టం చేశారు.





## ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి

**-సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా**

**టి మీడియా, ఆగస్టు 19, పినపాక ప్రతినిధి:**
ఆశా వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిఐటియు బూర్గంపాడు మండల కన్వీనర్ పాండవుల రామనాథం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం బూర్గంపాడు మండలంలోని మోరంపల్లి బంజర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో ఆశా వర్కర్ల సమస్యలపై ధర్నా నిర్వహించారు.అనంతరం పీహెచ్సీ వైద్యాధికారిణి డాక్టర్ లక్ష్మీ సాహితికి సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ మాట్లాడుతూ,ఈ నెల 25న జరిగే కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయాలని ఆశాలకు ఆయన పిలుపునిచ్చారు.గత ప్రభుత్వాలు 2023 సె ప్టెంబర్ లో 15 రోజులు సమ్మె చేసిన అనంతరం గత ప్రభుత్వం రాష్ట్ర నాయకత్వాన్ని పిలిచి ఆశాల సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి,అమలు చేయక పోగా వారి ఆశలపై నీళ్లు చల్లారని అన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చకపోగా వారికి సంబంధంలేని,బాధ్యత లేని పనులను చేయిస్తున్నారని ఆరోపించారు. ఆశాలకు నెలకు 18 వేల పారితోషికం ఇవ్వాలని, వారికి పీఎఫ్, ఈఎస్ఐ, సౌ కర్యాలు కల్పించాలని డిమాండ్ చేశా రు.ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వారి న్యాయమైన డిమాండ్స్ నెరవేర్చాలని, లేనిప క్షంలో సిఐటియు ఆధ్వర్యంలో ఆశా వర్కర్స్ తో భారీ ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తారని ఈ సందర్భంగా ఆయన అన్నారు.జులై నెల పెండింగ్ వేతనం ఆగస్టు నెల వేతనం కూడా ఆగస్టు నెల ఆఖరిలో ఇవ్వాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ బుచ్చమ్మ,తారాదేవి, సుగుణ, తోకల రత్నకుమారి, బాయమ్మ, భారతి, నాగమణి, వెంకటరమణ, సీత, తిరుపతమ్మ.విజయ తదితరులు పాల్గొన్నారు.

## గ్రానైట్ పరిరక్షణకు ఐక్య ఉద్యమాలు

నియోజకవర్గాల్లోనే గ్రానైట్ పరిశ్రమలు విస్తరించి ఉన్నాయని తెలిపారు. సంక్షోభంలో పడిన గ్రానైట్ పరిశ్రమలను ఆదుకోవాల్సిన అవసరం మంత్రులపై ఉందన్నారు. ఈనెలాఖరు నాటికి జిల్లాలోని ముగ్గురు మంత్రులను కలిచి సమస్యను వివరించాలని, అయినా పరిష్కారం కాని పక్షంలో ఆయా పార్టీల రాష్ట్రనాయకత్వంతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సైతం కలవాలని ప్రతిపాదించారు. బయినా గ్రాకైట్ రంగ పరిశ్రమలు పరిష్కారం కాని పక్షంలో ఖక్య ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు.

**ఉపాధిగా చూడాలి యుగంధర్**

వైట్ రంగాన్ని ప్రభుత్వాలు ఆదాయమార్గంగా కాకుండా ఉపాధిగా చూడాలని టీకేజీఎస్ఎఫ్ వోన్ జిల్లా అధ్యక్షులు యుగంధర్ సూచించారు. రాజకీయాలకు అతీతంగా 451 ఫ్యాక్టరీల పరిరక్షణకు కృషి చేస్తున్న పార్టీలకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రానైట్ పై సెంట్రల్ ఎక్సైట్ను రద్దు చేయాలని కోరాడు.

**గ్రానైట్ మనుగడ లేకపోతే జిల్లానే ప్రమాదం**

గ్రానైట్ మనుగడ లేకపోతే జిల్లాకే ప్రమాదమని సీపీఐ జిల్లా నాయకులు శింగు నర్సింహారావు. బీఆర్ఎస్ . జిల్లా నాయకులు ఉప్పల వెంకటరమణ, సీపీఐ(ఎంఎల్) మాస్ న్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వర్లు న్యూనెమో జిల్లా నాయకులు మోహన్ పు ఆందోళన వ్యక్తం చేశారు. 15 ఏళ్లుగా గ్రానైట్ రంగం తన ప్రాబవాన్ని కోల్పోతోందన్నారు. మోడీ ప్రభుత్వం ఐదా పారిశ్రామిక వేత్తలకు రూ.ప్రభుత్వరంగంలో ఏ నిర్మాణం చేసినా గ్రానైట్ వాడాలనే నిబంధన తీసుకురావాలని కోరారు. ఈ సమావేశంలో సీఐటీయూ రాష్ట్ర నాయకులు రాజారావు, తెలంగాణ రైతుసంఘం జిల్లా కార్యదన్ని మాదినేని రమేష్ నాయకులు బండి రమేష్, సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు విష్ణు కళ్యాణం వెంకటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీనివాస్, బోడపట్ల సుదర్శన్, జబ్బార్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై. విక్రమ్ టీయూసీ రాష్ట్ర నాయకులు రామయ్య ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గాదె లక్ష్మీనారాయు, గ్రానైట్ అసోసియేషన్ నాయకులు కమరపు గోపాలరావు, మోరంపుడ్ పరమేశ్వరరెడ్డి, బుగ్గవీటి శ్రీధర్, తెడ్డు రమేష్, వేముల రవి, కొనకంచి మల్లి, తమ్మినేని సాగర్, పాల్గొన్నారు.

## మేం ఏది చెబితే అదే రూల్.?




**లోన ఉన్న బోర్డు తెచ్చి..**

ఓ గిరిజన బంజారా వ్యక్తి బస్టాండ్ సెంటర్లో వ్యాపారం నిర్వహిస్తున్నాడు. చలానాలు, న్యూసెన్స్ కేసులంటూ ఆ వ్యక్తి వద్దకు వెళ్లి మాట్లాడారు. అంతేకాకుండా అతను షాపులోపల దాచుకున్న బోర్డును బయటకు తీసుకురావాలి అంటూ బెదిరింపులకు పాల్పడినట్లు తెలుస్తుంది. పోలీసుల జులుం ఆదేశాలతో గిరిజన వ్యక్తి భయభ్రాంతులకు గురయ్యారు. లోన దాచి ఉన్న బోర్డును షాపు ముందు పెట్టాలని ఆదేశించారు. సదరు గిరిజన వ్యక్తి ఎంత చెప్పిన వినకపోవడంతో చేసేది ఏమీలేక భయంతో బోర్డుని బయటకు తీసుకొచ్చి షాప్ ముందు ఏర్పాటు చేశారు. బోర్డు పెట్టిన కొద్ది సెకండ్లలో షాపు ముందు బోర్డు ఉంచి దాని పక్కన వ్యక్తిని నిలబెట్టి మరి ఫోటో తీయడం పోలీసుల పనితీరు చర్చనీయాంశంగా మారింది. ఈ విషయం ఆ ప్రాంతం లోని సీసీ కెమెరాలో రికార్డ్ అయిన దృశ్యాలు పోలీసుల పనితీరు ను కళ్లకు కట్టేటట్టు కనిపిస్తున్నాయి.

**ఇదేం పనితీరు**

రోడ్డు ప్రమాద రక్షణ చర్యలలో భాగంగా చేపడుతున్న పనులు బాగానే ఉన్నా రహదారిని ఆక్రమించుకొని నిర్మాణాలు చేపట్టిన వారిని వదిలేసి సామాన్యులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ కేసులు అంటూ భయాందోళన కు గురి చేయడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఫ్రెండ్లీ పోలీసింగ్ వ్యవస్థను బలపోతం చేయాలని ప్రభుత్వం చెబుతుండడంతో అదే రీతిలో పోలీసులతో మమేకమై ఎందుకు మాట్లాడుతున్న వారిపై బెదిరింపులకు పాల్పడుతున్న కొందరి పనితీరుతో గ్రామస్తులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.